


# నవభూమి

## జిల్లా అనుబంధం

20 జూన్ ,2025 శుక్రవారం పేజీలు:7
www.epaper.navabhoomi.in

# మావోయిస్టుల లొంగుబాటు

- భద్రాద్రి కొత్తగూడెంలో 12 మంది మావోయిస్టుల లొంగుబాటు
- ఆపరేషన్ చేయూత: ప్రశాంత జీవితం వైపు అడుగులు
- ఈ ఏడాది 294 మంది మావోయిస్టుల లొంగుబాటు
- తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ విజ్ఞప్తి
- జనజీవన స్రవంతిలో కలిసిన వారికి ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధం
- "చికిత్స కంటే నివారణే మేలు": మావోయిస్టులకు ఎస్పీ పిలుపు
- లొంగిపోయిన మావోయిస్టులకు తక్షణ, దీర్ఘకాలిక సహాయం





**కొత్తగూడెం జూన్ 19 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు, 81, 141 సీఆర్పీఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కొరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా లొంగిపోయిన సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు కల్పిస్తున్న సదుపాయాలను గురించి తెలుసుకుని, నక్సలిజాన్ని విడనాడి కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని నిర్ణయించుకొని వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న 12 మంది మావోయిస్టులు (ముగ్గురు మహిళా సభ్యులు) జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎదుట గురువారం లొంగిపోయారు. లొంగిపోయి వారిలో డివిజన్ కమిటీ సభ్యులు ఇద్దరు, ఏరియా కమిటీ సభ్యులు నలుగురు పార్టీ సభ్యులు, ఇద్దరు మిలిటీయా సభ్యులు ఇద్దరు, ఆర్పీసీ సభ్యులు ఇద్దరు లొంగిపోయారు. హేమచంద్రపురం పోలీస్ హెడ్ క్వార్టర్ లో జరిగిన మీడియా సమావేశంలో ఎస్పీ వివరాలు వెల్లడించారు. ఈ సంవత్సరం జనవరి నుండి ఇప్పటివరకు వీరితో కలిపి 294 మావోయిస్టు దళ సభ్యులు లొంగిపోయారు. డివిజన్ కమిటీ సభ్యులుముగ్గురు, ఇద్దరు, ఏరియా కమిటీ సభ్యులు 17 మంది, ప్లాటూన్ సభ్యులు 34, మిలిటీయా సభ్యులు 107 మంది. ఆర్పీసీ సభ్యులు 35 మంది, డి ఏ కె ఎం ఎస్/కె ఏ ఎం ఎస్ ఎస్సభ్యులు -47, చైతన్య నాట్యమండలి సభ్యులు 30, జీ ఆర్డీ సభ్యులు 21 జనజీవన స్రవంతిలో కలిసి తగిన పునరావాస సౌకర్యాలను పొందారని వివరించారు. ప్రస్తుతం సీపీఐ (మావోయిస్టు) సాయుధ దళాల సంచారం తెలంగాణ - చత్తీస్ గఢ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలలో ఉన్నది. ఈ సరిహద్దు గ్రామాల ప్రజలు ఎట్టి పరిస్థితులలో మావోయిస్టు దళాలకు సహకరించకూడదు. మావోయిస్టుల సమాచారము తెలిసినట్లయితే వెంటనే దగ్గరలో గల పోలీస్ స్టేషన్ లలో గాని లేదా జిల్లా ఉన్నతాధికారులకు గాని తెలియజేయాలి. ఇలా ప్రజలు అందించిన సమాచారం ద్వారానే ఇటీవల ములుగు జిల్లాలో 20మంది సాయుధ దళ సభ్యులను అరెస్టు చేశారని,అలాగే 12 ఆయుధాలను కూడా జప్తు చేసినట్లు వివరించారు.

**చికిత్స కంటే నివారణే మేలు:**

జనజీవన స్రవంతిలో కలిసిన అజ్ఞాత సాయుధ దళ మావోయిస్టులకు తెలంగాణ ప్రభుత్వము పోలీస్ శాఖ వెనువెంటనే తగిన రివార్డు ఇస్తామని, చత్తీస్గఢ్ ప్రభుత్వం, పోలీస్ శాఖ సహకారంతో అవసరమైన దీర్ఘకాలిక పునరావాస సౌకర్యాలు కూడా కల్పిస్తామన్నారు. మావోయిస్టు అజ్ఞాత సాయుధ దళాలు తెలంగాణ ప్రాంతంలో సంచరించినట్లయితే ఏ ఒక్క దళ సభ్యుడు కూడా పోలీసు శాఖ తీసుకునే చట్టపరమైన చర్యల నుండి తప్పించుకోలేడని, దానికి ఉదాహరణ గత సంవత్సరం 2024లో, ఇటీవలే వివిధ ప్రాంతాలలో -జరిగిన ఎదురుకాల్పులలో కరిగుట్టలతో పాటు, మావోయిస్టులు మొత్తం 31 మంది తమ విలువైన ప్రాణాలను కోల్పోవడాన్ని మనం మరువకూడదన్నారు. తెలంగాణ ఎన్నటికీ వీరికి ఆశ్రయం కాజులదని,ఇక్కడ ప్రజలు చాలా చైతన్యవంతులు వారు కాలం చెల్లిన, ఆచరణాత్మకం కానీ సిద్ధాంతాలను పరిగణలోకి తీసుకునే కాలం ఎప్పుడో చెల్లిపోయిందన్నారు.

అజ్ఞాత దళ సభ్యులు, వారికి సహకరించే మిలీసియా మరియు ఆర్పిసి సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జనజీవన స్రవంతిలో కలిసి మీ కుటుంబ సభ్యులతో ప్రశాంతమైన జీవనం గడుపుటకు, మీ అభివృద్ధికి కావలసిన పునరావాస సౌకర్యాలు కల్పించుటకు తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు కృషి చేస్తారని వెల్లడించారు. గురువారం లొంగిపోయిన 12 మంది మావోయిస్టు దళ సభ్యులకు తక్షణ సహాయంగా ప్రతి ఒక్కరికి 25 వేల రూపాయల చొప్పున మొత్తం రూ.3 లక్షలు ఇచ్చారు. తదుపరి వారి క్యాడర్ల వారిగా మిగతా నగదును, ఆధార్ కార్డులు మరియు బ్యాంకు అకౌంట్స్ తీసుకున్న తర్వాత వారి బ్యాంకు ఖాతాలలో మొత్తం 26లక్షలు చెక్కుల రూపంలో వేస్తామన్నారు. ఏడుగురు మాజీ దళ సభ్యులకు వారి ర్యాంకుల వారిగా మొత్తంగా 12 లక్షల రూపాయల నగదును చెక్కుల రూపంలో అందిస్తున్నాము. మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర స్థాయి నాయకులు సత్వరమే జనజీవన స్రవంతిలో కలిసి ప్రజాస్వామ్య పద్ధతులలో, ప్రజల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని,, జనజీవన స్రవంతిలో కలిసి మావోయిస్టు అగ్ర నాయకులకు ప్రత్యేకమైన పునరావాస చర్యలు తీసుకొనుటకు పోలీస్ శాఖ ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు.

## అమెరికా సామ్రాజ్యవాద కాంక్ష భాగమే

# పాలస్తీనాపై యుద్ధం

5

## రూ.7700.87 కోట్ల

# రుణ ప్రణాళిక

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం జూన్ 19 నవభూమి ప్రతినిధి:** 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.7700.87 కోట్లు లక్ష్య సాధనకు బ్యాంకర్లు సహకరించాలి అని కలెక్టర్ కోరారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో బ్యాంకర్లు, జిల్లా అధికారులతో కలెక్టర్ జితేష్ వి. పాటిల్ డీసీసీ, డీఎల్ఆర్సీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్షిక రుణ ప్రణాళికను ఖరారు చేశారు. అలాగే గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రైతులకు రుణాల పంపిణీ, స్వయం సహాయక సంఘాల రుణాలు, రికవరీ, పీఎం జీపీవై రుణాలు, ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల పథకాలకు సంబంధించి రుణ లక్ష్య పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యసాధనకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. 2024-25 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 వరకు రూ. 5242.49 కోట్ల కు గాను 3960.63 కోట్లు రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. వివిధ పథకాల్లో మంజూరైన రుణాల రికవరీపై శ్రద్ధ వహించాలని కోరారు. యువతకు ఉపాధి కల్పించే విషయంలో చొరవ చూపాలని బ్యాంకర్లకు సూచించారు. అనంతరం 2025-26 ఆర్థిక సంవత్సరం వార్షిక రుణ ప్రణాళికను రూ.7700.87 కోట్లతో కలెక్టర్ ఆవిష్కరించారు.

వ్యవసాయ అవసరాల కోసం రూ.3838.00 కోట్లు ఎంఎస్ఎంఈ కింద రూ.847.80 కోట్లు, ఇతర రంగాలకు రూ.4,883.99 కోట్ల రుణాలుగా బ్యాంకర్లు అందజేయాలని కోరారు. రుణాల కోసం బ్యాంకులకు వచ్చే రైతులకు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జించే పంటల సాగుపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న రైతు వేదిక వద్ద బ్యాంకు వారు శిబిరాలు ఏర్పాటు చేసి రైతులకు రుణ సహాయం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, పరిశ్రమల శాఖ మేనేజర్ తిరుపతయ్య, పశు సంవర్ధక శాఖ డిడి వెంకటేశ్వర్లు మరియు అన్ని బ్యాంకుల మేనేజర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు

# త్వరగా నిర్మించుకోవాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

4





గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. రాజ గోపాల్‌ను జిల్లా కోర్టులో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించిన ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

# జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసిన మధ్యాహ్న భోజన వర్కర్లు



**సత్తుపల్లి, నవభూమి, జూన్ 18 :** ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారిని మధ్యాహ్న భోజన వర్కర్లు గురువారం కలిశారు. జిల్లా పర్యటనలో భాగంగా సత్తుపల్లి వచ్చిన డిఇఓ సామినేని సత్యనారాయణకు మధ్యాహ్నం భోజనంకార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వినతి పత్రం ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మధ్యాహ్నం భోజనం వర్కర్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అర కోరగా మెనూ చార్జీలు పెంచి నాణ్యమైన భోజనం అందించాలని మధ్యాహ్నం భోజన కార్మికులపై ఒత్తిడి తీసుకొస్తున్నారన్నారు. దీని తక్షణమే నిలుపుదల చేసి పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలన్నారు. కార్మికులకు నెలకు పదివేల వేతనం అందించాలన్నారు. గత ప్రభుత్వం 2023 అక్టోబర్ రెండో తేదీ నుంచి సీఎం పోషకాహార పథకాన్ని అమలు చేసిందన్నారు. దానికి సంబంధించినటువంటి బడ్జెట్ విడుదల కాలేదన్నారు. దీని మూలంగా చాలామంది వంట కార్మికులు వేలాది రూపాయలు నష్టపోయారన్నారు. తక్షణమే వారికి పెండింగ్లో ఉన్నటువంటి సీఎం పోషకాహార పథకానికి రావాల్సిన నిధులను విడుదల చేయాలన్నారు. గత సంవత్సరం రావాల్సిన కోడిగుడ్ల బిల్లులు 9, 10 తరగతిలో మెనూ చార్జీలు తక్షణమే ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన ఒకటి నుంచి 8 తరగతి వరకు మెనూ చార్జీలను తక్షణమే ఇవ్వాలని కోరారు. గత విద్యా సంవత్సరం నుంచి వంట పాత్రలు మంజూరయ్యాయని చెప్పారని ఇప్పటివరకు ఈ జిల్లాలో వంట పాత్రలు అందజేయలేదన్నారు. తక్షణమే వంట పాత్రలు, గ్యాస్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నక్క రాజేష్ రావు, కాంప్లెక్స్ హెచ్ఎం శైలజ కుమారి, ఏఐటియుసి సత్తుపల్లి మండల కార్యదర్శి తెరగారపు రామారావు మధ్యాహ్నం భోజనం కార్మికులు కర్లపూడి లక్ష్మి,తెలగారపు కనకదుర్గ, నిమ్మటూరి కృష్ణవేణి,వల్లెపు కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు

# రైతులతో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సమావేశం

**ఏర్రుపాలెం,నవభూమి,జూన్ 20 :** స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి గురువారం నూతన రైల్వే లైన్ నిర్మాణానికిభూములు కోల్పోయిన రైతులతో ప్రత్యేక సమావేశం గ్రామసభ తాసిల్దార్ మన్నె ఉషా శారద సమక్షంలో ఏర్రుపాలెం రైతు వేదికలో నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ఎర్రుపాలెం,కేశిరెడ్డిపల్లి, రేమిడిచర్ల గ్రామాల్లోని రైల్వేలైను నిర్మాణా నికి భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వంఅందించే నష్టపరిహారం గురించి వివరించారు.ఏ రైతుకు చెందిన ఎంత భూమి రైల్వే లైన్ వారు తీసుకున్నది వివరించారు.భూములునష్టపోయిన ప్రతి రైతుకు తప్పకుండా ప్రభుత్వంద్వారా నష్ట పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఏర్రుపాలెంలో జరుగుతున్న రైతు రెవెన్యూ సదస్సును,సకునవీడులో జరుగుతున్న సదస్సులను పరిశీలించి రెవెన్యూ సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఎర్రుపాలెం రైతుసదస్సులో 128 దరఖాస్తులు,సకనవీడు రైతు సదస్సులో 17 దరఖాస్తులు అందినట్లు అధికారులు



తెలిపారు.ఈకార్యక్రమంలోమధిరమార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహా రావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,ఆర్ఐ లు ఎస్ రవికుమార్,బి రాజశేఖర్,ఏఎస్ ఓ జాన్ దర్గా సాహెబ్,యుడిసి శిరీష,మూడు గ్రామాలరైతులు పాల్గొన్నారు.

# సంజీవరెడ్డి పాలెం ప్రధాన రహదారిపై ప్రమాద గుంతలు

## పొంచి ఉన్న ప్రమాదం




**బూర్గంపాడు జూన్ 19 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సంజీవరెడ్డిపాలెం గ్రామ ప్రధాన రహదారిపై అత్యంత ప్రమాదకర గుంత నడిరోడ్డుపై ఏర్పడి వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. వివిధ ప్రభుత్వ కార్యాలయలు బూర్గంపాడులో ఉండటంతో ప్రజలు నిత్యం అటు వెళ్లేక తప్పదు అంతేకాకుండా భద్రాచల పుణ్యక్షేత్రానికి నిత్యం అటువైపుగా ప్రజలు ప్రయాణిస్తూనే ఉంటారు. ఆదమరిసి వాహనం నడిపితే ప్రమాదం తప్పదు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు అత్యంత ప్రమాదకరంగా ఈ గుంత మారింది. వర్షం వస్తే ఈ గుంత కానరాక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతే తప్ప ఈ గుంతలు పూడ్చే అధికారులు లేరు. బూర్గంపాడుకి కూత వేట దూరంలో ఉన్న సంజీవరెడ్డిపాలెం ప్రమాదకర గుంతను సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ప్రాణ నష్టం జరగకముందే మరమ్మత్తులు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రతి ఏట రెండు లేదా మూడుసార్లు రహదారి మరమ్మత్తులు జరుగుతున్నప్పటికీ నామమాత్రపు మరమ్మతులతో చేతులు దులుపుకొని కాసులు కురిపించుకుంటున్న కాంట్రాక్టర్లు అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నామమాత్రపు మరమ్మత్తులతో చేతుల దులుపుకుంటున్న వైనం. కాంట్రాక్టర్లకు ఆదాయ వనరుగా బుర్గంపాడు ప్రధాన రహదారి మారిందని ప్రజలు బహిరంగంగా గుసగుసలాడుతున్నారు. శ్రీరామనవమికి ఒకసారి మరమ్మత్తులు, ముక్కోటి మరోసారి ఇలా ప్రతి ఏట రెండు మూడు సార్లు మరమ్మత్తులు చేసి జేబులు నింపుకుంటున్న కాంట్రాక్టర్లు. రాబోయే రోజుల్లో అధిక వర్షాల దృష్ట్యా గుంతల్లో నీరు చేరి ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉన్నందున అధికారులు చొరవ తీసుకొని ప్రధాన రహదారులపై ప్రమాదకర గుంతలకు మరమ్మత్తులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

# ఆధునిక వ్యవసాయ పద్ధతులతో పత్తి సాగు చేపట్టాలి

## జిల్లా వ్యవసాయ అధికారి ధనసారి పుల్లయ్య



**చింతకాని, నవభూమి, జూన్ 19:** ఆధునిక వ్యవసాయ పద్ధతులతో పత్తి సాగు చేపట్టాలని జిల్లా వ్యవసాయ అధికారి ధనసారి పుల్లయ్య మండల రైతాంగానికి సూచించారు. గురువారం మండల పరిధిలోని పందిళ్ళపల్లి, జగన్నాధపురం, గాంధీనగర్ గ్రామాల్లో పత్తి సాగుచేసిన పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట సాగు చేసే సమయానికి ముందు జాగ్రత్తలు తీసుకోవాలని నాటే ముందు విత్తన శుద్ధి చేయాలని సూచించారు. భూమిలో తేమ సరిగా ఉన్నప్పుడు మాత్రమే పత్తి విత్తనాలు విత్తాలని అప్పుడే మొలక శాతం అధికంగా ఉంటుందన్నారు. నాటే విధానం ,సాగు విధానం, ఎరువులు నిర్వహణ, నీటి యాజమాన్యం, తెగుళ్ల నియంత్రణ తదితర అంశాల పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ మానస ఏఈవోలు బి రాము, కార్తీక్ ,రైతులు కిలారి వెంకటేశ్వ ర్ రెడ్డి, వాకా వీరారెడ్డి, వత్సవాయి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాథపురంలో పెట్రోల్ బంక్ ప్రారంభం

## గ్రామీణ ప్రాంతంలో పెట్రోల్ బంక్ నెలకొల్పటం అభినందనీయం: ఎమ్మెల్యే జారె



**ములకలపల్లి జూన్ 19 నవభూమి:** ములకలపల్లి మండలం జగన్నాథపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన హెచ్ పి పెట్రోల్ బంక్ ను అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పెట్రోల్ బంక్ ద్వారా జగన్నాథపురం మరియు పరిసర గ్రామాల ప్రజలకు సులభంగా పెట్రోల్ డీజిల్ అందుబాటులోకి వస్తుందన్నారు. రైతులు వాహనదారులకు నాణ్యమైన ఇంధనాన్ని సరఫరా చేసి వారి మన్ననలు పొందాలన్నారు. గ్రామీణ ప్రాంతంలో పెట్రోల్ బంక్ నెలకొల్పటం అభినందనీయమని స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**తిరుమలాయపాలెం నవ భూమి జూన్ 19:** తిరుమలాయపాలెం మండల పరిధిలోని బచ్చోడు గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామసహాయం అరవింద్ రెడ్డి గారి నివాసంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామసహాయం అరవింద్ రెడ్డి.మండల ఇంచార్జ్ గుర్రాల శ్రీనివాస్ రెడ్డి. మాజీ ఎంపిపి కొప్పుల అశోక్. షేక్.కరీం. మల్లయ్య.తదితరులు ఉన్నారు.

# ఫుట్ పాత్ అక్రమణలు తొలగింపు

## ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు



**ఖమ్మం, నవభూమి, జూన్ 19:**నగరంలోని పలు కీలకమైన రహదారుల్లో ట్రాఫిక్ కు అంతరాయం, పాదచారులకు అసౌకర్యం కలిగించేలా ఫుట్ పాత్ లపై ఏర్పాటు చేసిన ఆక్రమణలను ట్రాఫిక్ పోలీసులు గురువారం తొలగించారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. కమన్ బజార్, కస్బాబజార్, పాత బస్టాండు రోడ్డులో కిలోమీటర్ల మేర ఫుట్ పాత్ ల మీద చిరు వ్యాపారాలు, వ్యాపార సముదాయాలు, టిఫిన్ సెంటర్లు, టీ స్టాళ్లు, పండ్ల వ్యాపారాలు రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు చేస్తుండడంతో పాటు వాహనాలు పార్క్ చేస్తుండడంతో ప్రజలు, వాహనదారులకు ట్రాఫిక్‌కు ఇబ్బందులు ఏర్పడుతున్నట్లు గుర్తించిన ఇటీవల వ్యాపారులకు పలు సూచనలు చేశామని తెలిపారు. నగరంలో పెరుగుతున్న రద్దీ దృష్టిలో పెట్టుకొని ప్రతి రోజు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి .. ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగిస్తామని తెలిపారు. ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా సజావుగా జరిగేలా స్దానిక వ్యాపారులు ట్రాఫిక్ పోలీసులకు సహకారించాలని సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మ దిన వేడుకలు

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుని ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ





**జూలూరుపాడు, జూన్ 19 (నవ భూమి ప్రతినిధి)** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రంలో గురువారం పార్టీ కార్యాలయంలో సంబరాలు జరుపుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలోతు మంగీ లాల్ తో కలిసి జిల్లా పార్టీ నాయకులు లేళ్ల వెంకట రెడ్డి కేకు కోసి శుభాకాంక్షలు తెలియజేశారు. యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంచర్ల హరీష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేకు కోసి వేడుకలు జరుపుకున్నారు.అనంతరం రోగులకు పండ్లు పంచి పెట్టారు.ఆయా కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,యువజన నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్యను అందించాలి: ఎమ్మెల్యే కూనంనేని



**కొత్తగూడెం జూన్ 19 నవభూమి ప్రతినిధి:** ప్రభుత్వ, ప్రైవేటు విద్య సంస్థలు విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని న్యూ గొల్లగూడెం కిడ్స్ పార్క్ పాఠశాలలో గురువారం ఎనిమిదో తరగతిని కూనంనేని ప్రారంభించి మాట్లాడారు. ప్రైవేటు విద్యా సంస్థలు వ్యాపార దృక్పథంతో కాకుండా సామాజిక సేవా దృక్పథంతో తమ విద్యా సంస్థలను కొనసాగించాలని సూచించారు. పట్టణంలోని కిడ్స్ పార్క్ పాఠశాల మెరుగైన విద్యను అందించి విద్యార్థుల భావి జీవితానికి బాటలు వేయాలని, ఏజెన్సీ గ్రామాలకు కేంద్రంగా ఉన్న కొత్తగూడెం పట్టణంలో కిడ్స్ పార్క్ పాఠశాల స్థాపించి పేద విద్యార్థులకు విద్యను అందించడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, వైజ్ఞానిక ప్రదర్శనలను తిలకించి అభినందించారి. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, నాయకులు మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, యూసుఫ్, ధర్మరాజు, సత్యనారాయణ చారి, దుర్గ, నేరెళ్ల రమేష్, ముత్యాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు



**కొత్తగూడెం జూన్ 19 నవభూమి ప్రతినిధి:**భారత ప్రజాస్వామ్యాన్ని రాజకీయ సాంస్కృతిక విలువలను కాపాడేందుకు తన జీవితాన్ని రాజ్యాంగ పరిరక్షణ కోరకు భరత్ జోడో యాత్ర చేసిన యువనాయకుడు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ లిగల్ సెల్ నాయకులు కోర్టు ఆవరనలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేష్ గడిపెల్లి. వివి సుధాకర్, సుధాకర్ వేల్పుల. పప్పుల ప్రసాద్.. గడదాసు నాగరాజు, తెల్లబోయిన రమేష్, కున్సోత్ నవీన్, పాల రాజశేఖర్, డి. రవి కుమార్, జయరాజ్, తదితరులు పాల్గోనారు.

# ఐటిడిఏ ఆధ్వర్యంలో ప్రపంచ సికిల్ సెల్ అనీమియా దినోత్సవం

## పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్







**భద్రాచలం జూన్ 19 నవభూమి ప్రతినిధి:** సికిల్ సెల్ అనీమియా ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసి గిరిజన గూడెంలలోని గిరిజన పిల్లలకు ఎక్కువగా వారసత్వంగా సంక్రమిస్తుందని వ్యాధి లక్షణాలు సంక్రమించిన పిల్లలనుంచి పెద్దల వరకు త్వరగా గుర్తించి సరైన వైద్య చికిత్సలు తీసుకుంటే వెంటనే నయమైపోతుందని, అందుకు ఏజెన్సీ ఏరియాలో పనిచేయుచున్న వైద్య సిబ్బంది ప్రత్యేక బాధ్యతలను తీసుకొని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా రక్త పరీక్షలు చేయించుకునే విధంగా అవగాహన కల్పించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం నాడు ప్రపంచ సికిల్ సెల్ అనిమియా దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మరియు ఐటీడీఏ పీవో బి రాహుల్ ఇతర శాఖల అధికారుల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సికిల్ సెల్ అనీమియా వ్యాధి ప్రాణాంతకమైనది కాదని, ఈ వ్యాధి జన్యుపరంగా కాకుండా తల్లిదండ్రుల నుండి సంక్రమిస్తుందని ముఖ్యంగా మన శరీరంలో ఎర్ర రక్త కణాలు 120 రోజులకి నశించి తిరిగి కొత్త రక్త కణాలు వస్తుంటాయని,ఈ వ్యాధి సోకిన వారికి 20 రోజులలోనే ఎర్ర రక్త కణాలు నశించి మన శరీరానికి అంతా పాకిపోయి రక్తహీనత, విపరీతమైన నొప్పి, చేతులు కాళ్లు వాపు, ఇన్ఫెక్షన్లు రావడం, పెరుగుదలలో జాప్యం జరగడం, దృష్టి సమస్యలు, అవయవ నష్టం, అంధత్వం, తీవ్రమైన చాతినొప్పి గుండె జబ్బులు, అల్సర్ వంటి వ్యాధులు సంభవిస్తాయని, త్వరగా గుర్తించి సరైన చికిత్సలు చేసుకుంటే ఎటువంటి వ్యాధులు దరి చేరవని అన్నారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ముందుగా సికిల్ సెల్ అనిమీయ టెస్టింగులు చేయించుకోవాలని ,పొరపాటున వ్యాధి లక్షణాలు కనిపిస్తే సరైన వైద్యం తీసుకుంటే పుట్టే బిడ్డ ఆరోగ్యవంతులుగా పుడతారని అన్నారు. ఐటీడీఏ పీవో మరియు వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు గిరిజనుల ఆరోగ్య విషయంపై ఎంతో శ్రద్ధ తీసుకొని కష్టపడి పని చేస్తున్నందున మన జిల్లాకు భారత దేశంలో రికార్డు స్థాయిలో మంచి గుర్తింపు వచ్చిందని, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు పీహెచ్సీలలో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టి నందుకు పిహెచ్సిల ఘనత రాష్ట్రస్థాయిలో మంచి పేరు వచ్చిందని, ఈ సందర్భంగా వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆయన తెలుపుతూ ఇదే స్ఫూర్తితో ఆదివాసి గిరిజన గ్రామాలలో ఈ వ్యాధి గురించి ఎక్కువగా గిరిజనులకు అవగాహన కల్పించి తప్పనిసరిగా సికిల్ సెల్ అనిమీయ టెస్టింగులు చేయించుకునే విధంగా వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. మారుమూల ప్రాంతాల్లో ఉండే గిరిజనులు ఎక్కువ శాతం మూఢనమ్మకాలను నమ్మి సరైన వైద్యం చేయించుకోలేరని వారిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అన్ని పీహెచ్సీలలో, సబ్ సెంటర్లలో, అంగన్వాడి సెంటర్లలో, పాఠశాలల్లో ముఖ్యమైన కూడళ్లలో సికిల్ సెల్ అనీమియా టెస్టింగ్ లు క్యాంపులు ఏర్పాటు చేసి, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా టెస్టింగులు చేయించుకొని వ్యాధి లక్షణాలు ఉంటే సరైన చికిత్సలు తీసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ఆదివాసి గిరిజన గ్రామాలలోని గిరిజన పిల్లల కొరకు ఈ యొక్క కార్యక్రమం ప్రత్యేకంగా రూపొందించబడినదని, జూలై 2023 నుండి ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, 2047 సంవత్సరం నాటికి ట్రైబల్ ఏరియాలోని గిరిజనులకు ఎటువంటి వ్యాధులు శోక కుండా ముఖ్యంగా సికిల్ సేల్ అనిమీయ వ్యాధిని పారదోలడానికి ఈ మహత్తర కార్యాన్ని చేపట్టడం జరిగిందని, అదేవిధంగా 17 రాష్ట్రాల్లో ప్రభావితం అయిన ఈ వ్యాధిని నామరూపం లేకుండా చేయడానికి ముఖ్యంగా 0 నుండి ఆయన 40 సంవత్సరాలు లోపు ప్రజలకు ముఖ్యంగా గిరిజనులకు స్క్రీనింగ్ టెస్టులు చేయించాలని అన్నారు. ఆదివాసి గిరిజన గూడెంలలో అపరిశుభ్రత వలన దోమలు ప్రబలే అవకాశం ఉందని, ప్రతి గిరిజన గ్రామంలో దోమల మందు పిచికారి చేయాలని, అలాగే మంచినీరు సరిగా లభ్యం గాని గ్రామాల వారికి తప్పకుండా ఈ వ్యాధి సంక్రమిస్తుందని, అటువంటి చోట స్వచ్ఛమైన మంచినీరు అందే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని, ఈ వ్యాధి గురించి గిరిజనులకు అవగాహన కల్పించి తప్పనిసరిగా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా క్యాంపులు నిర్వహించి ప్రతి ఒక్కరికి స్కానింగ్ టెస్ట్ లు నిర్వహించాలని అన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో, ఈఎంఆర్ఎస్, గురుకుల పాఠశాలలో, జిల్లా పరిషత్ పాఠశాలల్లో, అంగన్వాడి స్కూల్ లలో, చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు తప్పనిసరిగా మీ తల్లిదండ్రులకు మరియు మీ చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు అవగాహన కలిగించి సికిల్ సెల్ అనీమియా టెస్టులు చేయించుకునే విధంగా చూడాలని అన్నారు. కావున అధికారులు, అనధికారులు విద్యార్థిని విద్యార్థులు అందరూ వైద్యశాఖ సిబ్బందికి సహకారం అందించి సికిల్ సెల్ అనీమియా వ్యాధి దరిచేరకుండా చూడాలని ఆయన అన్నారు. అనంతరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ సికీల్ సెల్ వ్యాధి అనేది హిమోగ్లోబిన్ చేసే రుగ్మతల యొక్క సమూహామని, హిమోగ్లోబిన్ శరీరంలోని వివిధ కణాలకు ఆక్సిజన్ సరఫరా చేయడంలో బాధ్యత వహిస్తుందని, అసాధారణమైన హిమోగ్లోబిన్ మొలిక్యుల్స్ అణువుల వలన వారసత్వంగా సంక్రమించే ఒక రుగ్మత అని, ఇది ఎర్ర రక్త కణాలను కొడవలి లేదా చంద్రవంక ఆకారంలోకి మారుస్తుందని, సికిల్ కణాలు వొంగే గుణాన్ని తక్కువగా కలిగి ఉంటాయని అందువలన చిన్న రక్తనాళాల గుండా వెళుతున్నప్పుడు అవి పగిలిపోయి విచ్ఛిన్నమైపోతాయని, దీని ఫలితంగా ఎర్ర రక్త కణాల సంఖ్య తగ్గి రక్తహీనతకు దారితీస్తుందని ఆయన అన్నారు. ఈ వ్యాధి సంక్రమించకుండా ఉండాలంటే ప్రతి రోజు క్రమం తప్పకుండా నీటిని పుష్కలంగా తాగాలని, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని, హిమోగ్లోబిన్ కు మేలు చేసే పండ్లను ఎక్కువ శాతం తీసుకోవాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని అన్నారు. ఈ విధంగా జాగ్రత్తలు పాటిస్తే ఎటువంటి రోగాలు దరి చేరవని ఆయన అన్నారు. సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి గురించి ముందస్తు చర్యలు చేపట్టడానికి 130 గ్రామపంచాయతీలలో క్యాంపులు నిర్వహించి ప్రతి ఒక్కరికి టెస్టింగ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నామని, గిరిజన గ్రామాలలో ఉండే గిరిజన యూత్ యువకులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్ల సహకారముతో ప్రతి గిరిజన గ్రామంలో అవగాహన కల్పించి అందరికీ సికిల్ సెల్ అనీమియా టెస్టులు నిర్వహించి భవిష్యత్తులో గిరిజన కుటుంబాలలో ఎవరికి ఈ వ్యాధులు సంక్రమించకుండా మా వంతు సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో భాస్కర్,ఏసీఎంవో రమణయ్య, డిప్యూటీ డిఎంహెచ్ఓ విజయలక్ష్మి, ఏ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చైతన్య, సికిల్ సెల్ ప్రోగ్రాం అధికారి మధుకర్, ఆర్ ఎం ఓ రాజశేఖర్ మరియు ఇతర శాఖల అధికారులు వైద్య సిబ్బంది నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి లీగల్ సెల్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు




**కొత్తగూడెం జూన్ 19 నవభూమి ప్రతినిధి:**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ టిపిసిసి లీగల్ సెల్ ఆధ్వర్యంలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు భద్రాద్రి కొత్తగూడెం టీపీసీసీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ యాస యుగంధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి వి సుధాకర్, భద్రాద్రి కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, సీనియర్ న్యాయవాదులు గోపికృష్ణ, వై కృష్ణ, జియా ఉల్ హాసన్, మారపక రమేష్, అంకుష్ పాషా, సలీమ్ మియా, కె కుమార్, రవి, దేవదాస్, మహిళా న్యాయవాదులు యాస మౌనిక, నందిని, శ్వేతా బేబీ షామిలి తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదారులు త్వరగా నిర్మించుకోవాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- 4 విడతల్లో 5 లక్షల రూపాయలు లబ్దిదారుల ఖాతాలో జమ
- ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా చర్యలు
- ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు నిర్మించుకుంటున్న ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్







**ఖమ్మంరూరల్, నవభూమి, జూన్ 19:** ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదారులు త్వరగా నిర్మించు కోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. లబ్ధిదారులు మేళ్ళచెరువు వెంకమ్మ, గరిక రాధ లతో మాట్లాడి నిర్మాణ సమయంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం వేగంగా చేసుకుంటే ప్రభుత్వం నుంచి నిధులు వస్తాయని అన్నారు. బేస్మెంట్ వరకు పనులు పూర్తయితే ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాలో లక్ష రూపాయలు జమ చేస్తుందని కలెక్టర్ తెలిపారు. 4 విడతల్లో మొత్తం 5 లక్షల రూపాయలు ప్రభుత్వ సహాయం అందుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఎటువంటి సమస్యలు వచ్చిన వెంటనే తెలియజేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా కూపన్ ద్వారా ఇసుక ఉచితంగా సరఫరా చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఎటువంటి ఇబ్బందులు రావద్దని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండలం తహసీల్దార్ రాంప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

### భూ భారతి నిబంధనల ప్రకారం

# భూ సమస్యల పరిష్కారానికి కృషి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఏదులాపురం చెరువు హద్దులు నిర్ధారించి కబ్జాకు గురికాకుండా కాపాడాలి
- ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం నవభూమి బ్యూరో, జూన్ 19:** భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో దరఖాస్తు స్వీకరణ ప్రక్రియను పరిశీలించి నేరుగా దరఖాస్తులను తీసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సు లో భూ సమస్యలపై వచ్చే దరఖాస్తులను భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. పాస్ బుక్ ల కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, సర్వేయర్ ద్వారా పకడ్బందీ సర్వే నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఏదులాపురం చెరువు కబ్జాపై ఫిర్యాదులు వస్తున్నాయని, వెంటనే సర్వే చేసి కబ్జా కాకుండా ఏదులాపురం చెరువు హద్దులు ఏర్పాటు చేయాలని, చెరువు ప్రక్కన వాక్ వే ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఏదులాపురం చెరువు, మిషన్ భగీరథ ఇన్ టేక్ వెల్ కం పంప్ హౌస్ ను పరిశీలించారు. రాబోయే 10 నుంచి 20 సంవత్సరాల కాలానికి ఉపయోగపడేలా చెరువు పరిసర ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. చెరువు పరిసరాల్లో మొక్కలను నాటి మంచి నీడ నిచ్చే విధంగా చెట్లను పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండలం తహసీల్దార్ రాంప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.





# ఎల్‌హెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారానికై రాజీలేని పోరాటం

### -సంఘ అభివృద్ధియే లక్ష్యంగా నిరంతర కృషి

### -రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీల బాయ్



**కామేపల్లి,నవభూమి,జూన్ 19 :** ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యం లో గిరిజన తండాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి రాజీ లేని పోరాటాలను నిర్వహిస్తున్నట్లు ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీల బాయ్ గురువారం స్పష్టం చేశారు.లంబాడీల అభి వృద్ధికి, సంఘ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నట్టు తెలిపారు.లంబాడి హక్కుల పోరాట సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడుగా టేకులపల్లి మండలంలోని బావోజి తండా గ్రామానికి చెందిన భూక్య కిషన్ నాయక్ ఎన్నికయ్యారని లంబడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు దారావత్ గణేష్ నాయక్, జాతీయ అధ్యక్షుడు మూడవత శ్రీనివాస్ నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు ఫుల్ సింగ్ నాయక్, ఆదేశాల మేరకు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీల భాయి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా భూక్య కిషన్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వారి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. అనాది నుండి వెనకబడిన తమ జాతిల్లో చైతన్య తీసుకొచ్చి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు.తనకు అవకాశం కల్పించిన ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడికి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు తనను నమ్మి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షునిగా నియమించినం దుకు అజ్మీర సుశీల భాయికి ఆయన కృతజ్ఞతలు తెలిపా రు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మహిళా విభాగం అధ్య క్షురాలు ధరావత్ జ్యోతిబా య్,కారేపల్లి మండల అధ్యక్షుడు ఆంగోత్ రవి నాయక్,ఖమ్మం జిల్లా కార్యదర్శి వాంకడోత్ శేఖర్ నాయక్, భూక్యా నవీన్, మాన్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే




**కారేపల్లి,నవభూమి, జూన్19 :** కారేపల్లి మండలం గేటు రేలకాలపల్లి మాజీ సర్పంచ్ బానోత్ సక్రాం ను వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ పరామర్శించారు మాజీ సర్పంచ్ సతీమణి సరోజ ఇటీవల మృతి చెందింది ఆమె సంస్కరణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే సరోజ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లకి అర్పించారు. మృతురాలి భర్త సక్రాంతో పాటు ఆమె కుమారులు కూతుర్లను పరామర్శించి ఓదార్చారు. మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ మాలోత్ శకుంతల కిషోర్ ,మాజీ జెడ్పిటిసిలు వాంకుడోత్ జగన్, ఉన్నం వీరేందర్, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సొసైటీ ఉపాధ్యక్షుడు ధరావత్ మంగీలాల్, డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, నాయకులు అజ్మీర వీరన్న, బానోతు రామ్మూర్తి, అడప పుల్లారావు, కడియాల రాజు, బానోత్ శంకర్, భూక్య రమణ, వికాస్, గణితి సత్యనారాయణ, ముత్యాలరావు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

### అమెరికా సామ్రాజ్యవాద కాంక్ష భాగమే

# పాలస్తీనాపై యుద్ధం

- ఆయుధ వ్యాపారాన్ని విస్తరించేందుకు దేశాల మధ్య చిచ్చుపెడుతున్న ట్రంప్
- ఇరాన్..ఇజ్రాయిల్ యుద్ధంపై మోడీ నోరుమెదపాలి

  సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని
- ఇజ్రాయిల్ జరుపుతున్న దాడులను ఖండిస్తూ వామపక్షాల నిరసన ప్రదర్శన




**కొత్తగూడెం జూన్ 19 నవభూమి ప్రతినిధి:** ఆయుధవ్యాపారాన్ని విస్తరించుకునేందుకు దేశాల మధ్య చిచ్చుపెడుతూ యుద్ధాలకు అమెరికా ప్రేరేపిస్తోందని, ఇది ట్రాంప్ సామ్రాజ్యవాద కాంక్షకు ఇరాన్..ఇజ్రాయిల్ యుద్ధం పరాకాష్ట అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విమర్శించారు. వామపక్ష పార్టీల జాతీయ కమిటీల పిలుపులో భాగంగా గురువారం సంఘీభావ దినాన్ని పాటిస్తూ సిపిఐ, సిపిఎం, న్యూడెమోక్రసీ కార్యాలయాల నుంచి బస్టాండు సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించి అమరవీరుల స్తూపం వద్ద నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ ప్రపంచ దేశాలను తన చెప్పుచేతల్లో పెట్టుకొని కర్రపెత్తనం చేస్తోందని ఆరోపించారు. రెండు దశాబ్దాలుగా పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ నిరంతర బాంబు, వైమానిక దాడులకు పాల్పడుతూ లక్షలాదిమందికి పొట్టన పెట్టుకుంటూ మారణహోమాన్ని సృష్టిస్తుంటే అంతర్జాతీయ చట్టాలు, మానవహక్కులు హరించుకుపోతున్న పరిస్థితిలో పాలస్తీనా ప్రజలకు యావత్ ప్రపంచం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. అమెరికా ప్రోత్సహంతో ఇజ్రాయిల్ జరుపుతున్న భీభత్సవాన్ని నిలిపివేయాలని శాంతి ఖాముఖులు రోడ్లెక్కి ఇతర దేశాలకు స్ఫూర్తినివ్వాలని పిలుపునిచ్చారు. అమెరికా ముందు మోకరిల్లే విధానాలకు స్వస్తిచెప్పి ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధంపై ప్రధాని ట్రంపుకు వ్యతిరేకంగా మోడీ నోరువిప్పాలని, యుద్ధం నిలిపివేసి అక్కడి ప్రజల ప్రాణాలు కాపాడేందుకు ముందుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి ముద్ద బిక్షం, న్యూడెమోక్రసీ నాయకులు కె సురేందర్ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, నేరెళ్ల రమేష్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణాచారి, యూసుఫ్, షాహీన్, సిపిఎం జిల్లా నాయకులు ఏజే రమేష్, బ్రహ్మాచారి, లిక్కి బాలరాజు, ఎస్ లక్ష్మి, న్యూడెమోక్రసీ గౌని నాగేశ్వర్ రావు, కల్తీ వెంకటేశ్వర్లు, ఆదిలక్ష్మి, ప్రణయ్, మాస్ లైన్ నాయకులు జాటోత్ కృష్ణ, మాచర్ల సత్యం, అమర్లపూడి రాము తదితరులు పాల్గొన్నారు.

### ఏకగ్రీవంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

# మెడికల్ అసోసియేషన్ ఎన్నికలు

- అధ్యక్షుడిగా ఉడుముల తిరుపతిరెడ్డి
- ప్రధాన కార్యదర్శిగా కంభంపాటి రవి
- కోశాధికారిగా ఆరుట్ల లక్ష్మణ్



**కొత్తగూడెం జూన్ 19 నవభూమి జిల్లా బ్యూరో:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ (మెడికల్ అసోసియేషన్) అసోసియేషన్ కు ఎన్నికల నిర్వహించే ప్రక్రియలో భాగంగా బుధవారం స్వీకరించిన నామినేషన్లలో అధ్యక్షునిగా ఉడుముల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కంభంపాటి రవి, కోశాధికారిగా ఏ. లక్ష్మణాచారి నామినేషన్ వేయడం జరిగింది. ఒక్కొక్క పదవికి ఒక్క నామినేషన్ వచ్చినందున వీరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 2025 నుండి 2028 మూడు సంవత్సరాల కాల పరిమితికి అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోశాధికారి పదవులకు ఏకగ్రీవంగా ఎన్నికైనారని ఎన్నికల నిర్వాహకులు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు టి. తిరుపతి రెడ్డి కి, ప్రధాన కార్యదర్శి కంభంపాటి రవి కి కోశాధికారి ఏ లక్ష్మణాచారి కి నియామక పత్రాలను టీ టీ సిడిఎ ఆర్గనైజింగ్ సెక్రటరీ పి. రామకృష్ణారావు, టిటిసిడిఏ పరిశీలకులు ఏ మృత్యుంజయ రెడ్డి జిల్లా కేంద్రంలోని మెడికల్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలోఅందజేశారు.






### పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- అంగన్వాడిలో పిల్లలకు బోధన పకడ్బందీగా జరగాలి
- పిల్లల ఎదుగుదలను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలి
- ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలోని పల్లె
- దవాఖాన, అంగన్వాడీ సెంటర్ లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్








ఖమ్మం నవభూమి బ్యూరో, జూన్ 19: పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలోని పల్లె దవాఖానా, అంగన్వాడీ సెంటర్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు, గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న వైద్య సేవలు, పల్లె దవాఖానలో ఔషధ వివరాలను అడిగి తెలుసుకొని, పల్లె దవాఖానాలో బీపి చెక్ చేయించుకున్నారు. తనిఖీ సమయంలో ఏ.ఎన్.ఎం. సెలవులో ఉన్నారని ఆశాలు చెప్పగా, సెలవు విషయం డి.ఎం.హెచ్.ఓ. కు ఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలకు టీకాలను సకాలంలో అందించాలని సూచించారు. దవాఖానాలో ఉన్న మందుల నిల్వలను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఏదులాపురం అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పిల్లల అటెండెన్స్, స్టాఫ్ వివరాలను అడిగి తెలుసుకొని పిల్లలకు అందించే గుడ్లు, బాలామృతం స్టాక్ వివరాలను పరిశీలించారు. కోడి గుడ్లు నాణ్యత పరిశీలించి స్టాక్ తీసుకోవాలని అన్నారు. పిల్లల ఎదుగుదలను ఎప్పటి కప్పుడు మానిటరింగ్ చేయాలని అన్నారు. పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీ సమయంలో ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండలం తహసీల్దార్ రాంప్రసాద్, పల్లె దవాఖాన ఆశాలు సి.హెచ్. జానమ్మ, వి.కళావతి, అంగన్వాడీ టీచర్ ఎం. దుర్గమ్మ, ఆయా తిరుపతమ్మ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మోక్షానందం మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు



**ఎర్రుపాలెం,నవభూమి,జూన్ 19 :** తుది శ్వాస వరకు ఎర్రజెండాను నమ్మి పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరం కృషిచేసిన నాయకుడు రామాల మోక్షానందం మృతి సిపిఎం పార్టీకి తీరని లోటని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు.మండల పరిధిలోని మాము నూరు గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ గ్రామశాఖకార్యదర్శి రామాలమోక్షానందం అనారోగ్యంతో గురువారంమృతిచెందారు.మృతి చెందిన మోక్షనందం మృత దేహం పై నున్న నాగేశ్వరరావు సిపిఎం పార్టీ జెండాను కప్పి నివాళులు అర్పించారు. మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య,శీలం నరసింహారావు, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు,మధిర రూరల్ మండల కార్యదర్శి మంద సైదులు,డివిజన్ నాయకులు పాపినేని రామనరసయ్య,మండల కమిటీ సభ్యులుషేక్ లాల,నల్లమోతుహనుమంత రావు,సగుర్తిసంజీవరావు, కూడల్లినాగేశ్వర రావు,గౌరాజు రాములు,తాళ్లూరి వెంకట నారాయణ,దివ్వల వీరాంజనేయులు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి మోక్షాన కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# సిపిఐ జామ్లాతండా గ్రామశాఖ ఏర్పాటు




**కొత్తగూడెం జూన్ 19 నవభూమి ప్రతినిధి:** సిపిఐ పార్టీ జామ్లతండా గ్రామపంచాయతీలో గురువారం గ్రామ శాఖ ఏర్పాటు చేశారు. ఈ శాఖకు గ్రామ సెక్రటరీగా బానోత్ అనిల్ నాయక్,గ్రామ సహాయ కార్యదర్శిగా ఆంగోత్ రాంబాబు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ శాఖలో సభ్యులుగా సలహాదారులుగా అంగోత్ హేమ్లా నాయక్ ఇస్లావత్ రాములు నాయక్, ధరావత్ దేవునాయక్, రవీందర్ నాయక్, యూత్ నుండి బోడ నరేష్, ఆంగోతు రవీందర్, మహిళా విభాగం నుండి నరసమ్మ శిరీష,ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుజాతనగర్ మండలం జనరల్ సెక్రెటరీ దస్రు నాయక్, జిల్లా కావున్సిల్ జక్కుల రాములు, రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ధర్మారావు, సంయుక్త కార్యదర్శి హనుమంతరావు, మాజీ ఎంపీటీసీ మూడ్ గణేష్ నాయక్ పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంపై రైతులు సంపూర్ణ అవగాహన అలవర్చుకోవాలి




**కామేపల్లి,నవభూమి,జూన్ 19 :** రైతులు భూ భారతి చట్టంపై సంపూర్ణ అవగాహన అలవ ర్చుకోవాలని కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన ఆదర్శ రైతు ఎల్లమద్ది అప్పా రావు కోరారు.కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు గురువారం రెవెన్యూ సదస్సును విజయవంతంగా నిర్వహించడం,కొండాయిగూ డెం రెవిన్యూ పరిధిలోని గ్రామాల రైతులు సద స్సులో విరివిగా పాల్గొని సమస్యలపై రెవెన్యూ అధికారులకు దరఖాస్తులు సమర్పించి రసీదు లను పొందటం జరిగిందని తెలిపారు.సదస్సును

విజయవంతంగా నిర్వహించిన రెవెన్యూ అధికా రులు,సిబ్బందికి,రైతులు భారీగా హాజరై సమస్య లపై దరఖాస్తులు సమర్పించినందుకు,సదస్సు ను సద్వినియోగం చేసుకున్నందుకు అప్పారావుప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.భూ సమస్యల పరిష్కారానికి రెవిన్యూ సదస్సులు ఎంతగానో దోహదపడతాయని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు



**,ఎర్రుపాలెం,నవభూమి,జూన్ 19:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత,లోకసభ ప్రతిపక్ష నేత, కాబోయే భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ పుట్టినరోజువేడుకలను ఎర్రుపాలెం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వ హించారు.రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమి రెడ్డి సుధాకర్ రెడ్డి,మధిర మార్కెట్ చైర్మన్ బండారు నరసింహారావు నాయకులు కార్యకర్తలు సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరాహుల్ గాంధీ ఆధ్వర్యం లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా కార్యకర్తలు కష్టపడి పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో శీలం శ్రీనివాసరెడ్డి,బొగ్గుల గోవర్ధన రెడ్డి,కడియం శ్రీనివాసరావు,పసుపులేటి వెంకటనారాయణ,షేక్ ఇస్మాయిల్,నాగి రెడ్డి,కంచర్ల వెంకటనరసయ్య,పంబి సాంబశివరావు,జంగా పుల్లారెడ్డి,యన్నం పిచ్చిరెడ్డి,దేవరకొండశీను,ఏసు,బాబురావు,రవి, వెంకటరామిరెడ్డి, పాండురంగా రావు,రామిరెడ్డి,బాణావత్ శ్రీను, నన్నప నేని రామారావు,భాషతదితర నాయకు లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిటిసిడిఏ పరిశీలకులను సన్మానించిన

## నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి



**కొత్తగూడెం జూన్ 19 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అసోసియేషన్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ మెడికల్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం కావడంతో ఎంపికైన వారికి నియామక పత్రాలు అందించేందుకు టిటిసిడిఏ పరిశీలనగా వచ్చిన ఆర్గనైజింగ్ సెక్రటరీ పి .రామకృష్ణారావు ను పరిశీలకులు ఏ. మృత్యుంజయ రెడ్డి ని జిల్లా మెడికల్ అసోసియేషన్ భవనంలో నూతనంగా ఎంపికైన అధ్యక్షులు ఉడుముల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కంభంపాటి రవి, కోశాధికారి ఆరుట్ల లక్ష్మణ్ తోపాటు ఎన్నికల అధికారులుగా ఉన్న రాజేందర్ అగర్వాల్, కోటా శ్రీనివాసరావు లు, సుజాతనగర్ ప్రధాన కార్యదర్శి కూరపాటి గోపాల్ రావు టిటిసిడిఏ పరిశీలకులను మర్యాదపూర్వకంగా శాలువులతో సన్మానించారు..

# పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్‌పై అవగాహన అవసరం

■ కలెక్టర్ జితేష్ వి.పాటిల్







**కొత్తగూడెం జూన్ 19 నవభూమి ప్రతినిధి:** పంచాయతీ అభివృద్ధి సూచిక ( పి ఎ ఐ 2.0)లో పేర్కొన్న అంశాలపై గురువారం ఐ డి ఓ సిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ జీతేష్ వి పాటిల్ ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ అనేది కేవలం ఒక ర్యాంకింగ్ సూచిక కాదని, గ్రామీణ అభివృద్ధిని మలుపుతిప్పే ఒక ప్రణాళికాత్మక మార్గదర్శక పద్ధతి. ఈ సూచిక ద్వారా గ్రామ పంచాయతీల ప్రదర్శనను వివిధ పారామీటర్లలో అంచనా వేయవచ్చు. విద్య, ఆరోగ్యం, తాగునీరు, పారిశుద్ధ్యం, పర్యావరణం, డిజిటల్ లావాదేవీలు, మహిళా భాగస్వామ్యం వంటి విభిన్న అంశాల్లో పంచాయతీల స్థితిగతులు అర్థమవుతాయి అని పేర్కొన్నారు. కాబట్టి అందరు అధికారులు జాగ్రత్త వహించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ పోస్టర్లను ఆవిష్కరించి అన్ని మండలాలకు ఈ సర్వే ను అన్ని పంచాయతీలు, గ్రామాలలో విస్తీర్ణంగా ప్రచారం చేయాలని మరియు సిటిజన్ ఫీడ్బ్యాక్ మొబైల్ యాప్ ద్వారా ఇవ్వాలని కోరినారు. వరదల పట్ల అందరూ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, ఆపద సమయంలో అవసరమైన టార్చ్ లైట్లు, రోప్లు అందుబాటులో ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు మునగ సాగు, ఫామ్ పౌండ్స్ నిర్మాణం, అజోల్ల పెంపకం తదితరు వాటి పైన అవగాహన కల్పించాలని సూచించారు. ఈ శిక్షణలో గ్రామీణాభివృద్ధికి సంబంధించి తొమ్మిది ప్రధాన అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. పేదరికం లేని, మెరుగైన జీవనోపాధి పంచాయతీ, ఆరోగ్యకరమైన పంచాయితీ, బాలల స్నేహపూర్వక పంచాయతీ, తగినంత నీరు ఉన్న పంచాయతి, క్లీన్ అండ్ గ్రీన్ పంచాయతీ, పంచాయతీలలో స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాలు, సామాజికంగా న్యాయం, సామాజికంగా భద్రత కలిగిన పంచాయతీ, సుపరిపాలనతో పంచాయతీ, మహిళా అనుకూల పంచాయతీ లపై గ్రామ స్థాయిలో మొత్తం 147 సూచికలు (బైనరీ %-% 65, న్యూమరిక్ %-% 82) పై శిక్షణ శిక్షణ ద్వారా అధికారులకు పంచాయతీ అభివృద్ధి సూచిక అమలు విధానాలపై అవగాహన కల్పించారు.

జాతీయ స్థాయిలో మన జిల్లా గ్రామాలు ముందంజలో ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ నాగలక్ష్మి,జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి,విద్య శాఖ అధికారి వెంకటేశ్వరచారి, జిల్లా అధికారులుఅన్ని మండలాల ఏం పి డి ఓ లు, ఎంపీఓలు, ఏపీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విధాన పరిషత్ సిబ్బందిని అభినందించిన రాష్ట్ర టీవీవీపీ కమిషనర్ డా అజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్

## వైద్య సిబ్బంది సేవలకు ప్రశంసలు మరింత అంకితభావంతో పనిచేయాలని పిలుపు





**కొత్తగూడెం జూన్ 19 నవభూమి ప్రతినిధి:** జిల్లాలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి సిబ్బంది అద్భుతంగా సేవలను అందిస్తున్నారని రాష్ట్ర టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తెలిపారు. మారుమూల ప్రాంతాలైన కూడా అంకిత భావం తో పని చేసి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. గురువారం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన రాష్ట్ర టీవీవీపీ కమిషనర్ డా అజయ్ కుమార్ ఆసుపత్రులలో వార్డులను, ఓపి రూమ్స్, డయాలసిస్ వార్డ్, ఆపరేషన్ థియేటర్,ఫార్మసి స్టోర్ లను చూసి రోగులతో ఆసుపత్రిలో అందుతున్న సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు.50 పడకల ఆసుపత్రి అయినప్పటికీ 100 పడకల ఆసుపత్రి స్థాయిలో సేవలందిస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ తో కలిసి పాల్వంచ పట్టణంలో ఒక ఫంక్షన్ హాల్ లో జిల్లాలోని భద్రాచలం, చర్ల, అశ్వారావుపేట, బుర్గంపాడు, మణుగూరు, ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రులలో ఉత్తమ సేవలందించిన వైద్య సిబ్బంది కి ప్రశంస పత్రాలు అందించారు. ముందుగా చికిత్స పొంది ఆరోగ్యంగా ఉన్న వారీ నుండి అభిప్రాయాలు తెలుసుకున్నారు. సిబ్బంది మరింత బాధ్యతగా అంకిత భావం తో రోగులకు సేవ చేయాలని పిలుపిచ్చారు. వైద్యం చేసి ప్రాణాలు నిలబెట్టడం, రోగులకి సేవ చేయడం గొప్ప పుణ్య కార్యమని గుర్తు చేశారు. జిల్లాలో టీ వి వి పీ ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది సేవలు గుర్తించి ప్రశంస పత్రాలు ఇవ్వడం మంచి సంప్రదాయమని కితాబిచ్చారు. జిల్లా మంచి డీసిహెచ్ ఎస్ రవి ఉన్నారన్నారు.జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో పవిత్ర మైనది అని ఆ వృత్తిలో వైద్య సిబ్బంది కు మాత్రమే ప్రాణాలు నిలబెట్టే అవకాశం ఉందన్నారు. కాబట్టి ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా సేవలు అందించాలన్నారు. జిల్లాలోని అన్ని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో సూపరింటెంట్లు,ఇతర వైద్య సిబ్బంది చాలా కష్టపడి పనిచేస్తున్నారని తెలిపారు. ఆసుపత్రులకు నిధుల సమస్య కాదని, సమస్యలు అవసరాలుతన దృష్టికి తేవాలన్నారు. వాటిని చిన్న పరికరాలు, పెద్ద పరికరాలు, మరమ్మతులు, కొత్త నిర్మాణాలుగా విభజించాలన్నారు. జిల్లా వైద్యం పై అందరికి నమ్మకం ఏర్పడిందని, మంచి సంస్థలు సి ఎస్సార్ నిధులు ఇస్తాయని, ఇంకా బాగా పని చేయాలన్నారు. జిల్లాకు మంచి పేరు మీ అందరివల్లే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు, సీనియర్ జర్నలిస్ట్ ఎం.ఏ. వహబ్ జిల్లాలోని వైద్య విధాన పరిషత్ సూపరింటెండెంట్ లు, నర్సింగ్, పారామెడికల్, సానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో వైద్య విధాన పరిషత్ కమీషనర్ అజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ జీతేష్ వి. పాటిల్ ను ఘనంగా సన్మానించారు







## వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన






**కొణిజర్ల జూన్ 19 నవభూమి ప్రతినిధి:**రామ్ కి ఫౌండేషన్, ఎస్ బి ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొణిజర్ల మండలం తుమ్మలపల్లి ప్రాథమిక పాఠశాలలో వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రామ్ కి ఫౌండేషన్, యస్ బి ఐ ఫౌండేషన్ లు సంయుక్తంగా నిర్వహిస్తున్న యస్ బి ఐ సంజీవని ప్రాజెక్టులో బాగంగా కొణిజర్ల మండలంలోని గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలను గత నెల రోజుల నుండి నిర్వహిస్తున్నారు. యస్ బి ఐ సంజీవని ప్రాజెక్టులో బాగంగా గురువారం తుమ్మలపల్లి ప్రాథమిక పాఠశాలలో వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చేతులను ఎలా శుభ్ర పరుచుకోవాలి, పరిసరాలు ఎల్లప్పుడు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, వ్యాయామం చేస్తూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పాటించాలని అన్నారు. ఈ అవగాహనా కార్యక్రమంలో డాక్టర్ విజయభూషన్ డెమో రూపంలో విద్యార్థులకు చేతులను శుభ్రంగా ఎలా కడగాలో వివరించడం జరిగింది. విద్యార్థులు చేతులను పరిశుభ్ర పరుచకునే అలవాటు కొనసాగించాలని, 9 లీటర్ల హాండ్ వాష్ ప్యాకెట్లు పాఠశాలకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రజిని, రామ్ కి ఫౌండేషన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ నరేష్, డాక్టర్ విజయభూషన్, నాగ జ్యోతి, ప్రియాంక, అర్పిత, వీరభద్రం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత నాగ సీతారాములుకు సన్మానం



**కొత్తగూడెం జూన్ 19 నవభూమి ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ పదవి పొందిన నాగ సీతారాములు యాదవ్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు యాదవ న్యాయవాదులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి రవి యాదవ్, కాసాని రమేష్ యాదవ్, తెల్లబోయిన రమేష్ యాదవ్, వేల్పుల సుధాకర్ యాదవ్, నన్నే బోయిన రాంబాబు యాదవ్, జింక మదన్మోహన్ యాదవ్, ముని కోటి రాకేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బండి రమేష్‌కు సీపీఐ ఘన సన్మానం




**కూకట్‌పల్లి, జూన్ 19 (నవభూమి ప్రతినిధి):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) ఉపాధ్యక్షుడిగా బండి రమేష్ నియమితులైన సందర్భంగా ఆయనకు కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ) నేతలు ఘన సన్మానం చేశారు. గురువారం శ్రీశ్రీనగర్‌లోని సీపీఐ పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నేతలు చారి, కృష్ణ, ఉమాదేవి తదితరులు బండి రమేష్‌కు శాలువా కప్పి, పూలమాల వేసి సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండేలా రమేష్ సేవలు కొనసాగాలని కోరారు. ప్రజా సమస్యలపై పట్టు సాధించి, అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

### బితంబూరు దయాకర్ రెడ్డి







**తిరుమలాయపాలెం నవభూమి జూన్ 18:**గ్రామాల్లో మంజూరైన ఇందిరమ్మ గృహాలను త్వరితగతిన నిర్మాణ పనులు చేయాలని పాలేరు నియోజకవర్గ క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తంబూరు దయాకర్ రెడ్డి మరియు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్ అన్నారు గురువారం ఉదయం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో జరిగిన గ్రామపంచాయతీ కార్యదర్శుల ఇందిరమ్మ ఇండ్ల సమీక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల నివేదిక ప్రతి గ్రామపంచాయతీ కార్యదర్శి వద్ద ఉండాలని సూచించారు. ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులకు ఉచిత ఇసుక సరఫరా పై అవగాహన కల్పించాలని అదేవిధంగా ఇంటి నిర్మాణం కోసం ముందస్తు పెట్టుబడి నిమిత్తం ఐకెపి ద్వారా రుణం ఇప్పించుటకు ఐకెపి సిబ్బందితో సమన్వయం చేసుకోవాలన్నారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను ప్రతి పంచాయతీ కార్యదర్శి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని లబ్ధిదారులకు తగు సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు . అనంతరం తిరుమలాయపాలెం మండలం. కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించి వైద్యశాలలో సిబ్బంది పనితీరు వసతులపై అడిగి తెలుసుకున్నారు . డాక్టర్ల వివరాలను అడిగి పనితీరును పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యం.పి.డి.ఓ. యస్.కె.సిలార్ సాహెబ్, యం.పి.ఓ. పి.సూర్యనారాయణ, గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్ మిథున్ మరియు వివిధ గ్రామాల గ్రామపంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఈ ప్రాజెక్టు చేపట్టడం అన్యాయం: వద్దిరాజు రవిచంద్ర



**హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి జూన్ 19:**బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభసభ్యులు వద్దిరాజు రవిచంద్ర గోదావరి -బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్ పై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కు హాజరై పార్టీ అధ్యక్షులు , తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర మార్గ నిర్దేశనంలో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు బలమైన వాదన వినిపించారులిలిఈ ప్రాజెక్ట్ చేపట్టడం అక్రమం, అన్యాయం అని, దీనిని తమ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్ట్ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ, దీనిని వెంటనే రద్దు పర్చాల్సిందిగా తెలంగాణ ప్రజల పక్షాన కేంద్రం ముందు రాష్ట్ర ప్రభుత్వం తన వాదనను గట్టిగా వినిపించాలని ఎంపీ వద్దిరాజు కోరారులిబీఆర్ఎస్ సలహాలు,సూచనలను ఏ మాత్రం పరిగణనలోకి తీసుకోకుండా కేసీఆర్ పై రేవంత్ రెడ్డి నిందారోపణలకు దిగడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఎంపీ రవిచంద్ర సమావేశం నుంచి వాకౌట్ చేశారులిసమావేశంలో తాను మాట్లాడిన సారాంశాన్ని ఎంపీ వద్దిరాజు సచివాలయం మీడియా పాయింట్ విలేకరులకు వివరించారుఆంధ్ర ప్ర దేశ్ విభజన చట్టం ప్రకారం ఏదైనా ఒక రాష్ట్రం కొత్త ప్రాజెక్టును చేపట్టితే అపెక్స్ కౌన్సిల్లో ప్రాజెక్టు వివరాలను పెట్టి చర్చించి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. గతంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఇదే కారణం చూపించి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, తుమ్మిళ్ల, భక్త రామదాస్, దిండి వంటి ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వానికి కేంద్ర జలశక్తి శాఖకు కృష్ణా గోదావరి బోర్డులకు ఫిర్యాదు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా మీకు గుర్తు చేస్తున్నాను. ఇప్పుడు ఏపీ ప్రభుత్వం విభజన చట్టాన్ని ఉల్లంఘిస్తూ అపెక్స్ కౌన్సిల్లో చర్చించకుండా పోలవరం బనకచర్ల ప్రాజెక్టు వంటి విషయాల్లో దూకుడుగా వ్యవహరిస్తోంది. కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖలు జారీ చేయడానికి సన్నాహాలు చేస్తోందని తెలిసింది. పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ ఎజెండాలో చర్చించడం జరిగింది. కేంద్ర జలశక్తి శాఖ కూడా ప్రాజెక్ట్ ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును ఆమోదించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నట్టు తెలిసింది. నిజానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం విభజన చట్టాన్ని ఉల్లంఘించి చేస్తున్న ఈ చర్యలను చర్చించడానికి కేంద్రం అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయకుండా ప్రాజెక్ట్ అనుమతులు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టడం శోచనీయం. వాస్తవానికి, ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును వెనక్కి పంపి, అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో చర్చించాల్సి ఉండేది. కాబట్టి వెంటనే అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్ర జలశక్తి శాఖకు సీఎం లేఖ రాయాలని కోరుతున్నాం. తెలంగాణ ప్రయోజనాలను దబ్బతీసే ఈ అంశాలపై త్వరలోనే ఖిలపక్ష ఢిల్లీకి తీసుకెళ్లాల్సి ఉంటుంది. ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి పోలవరం బనకచర్ల ప్రాజెక్టు నిలిపివేయాలని ఏకవాక్యత తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలి. కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులకు జాతీయ హోదా కల్పించమని అడిగినా, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా కోరగా కేంద్రం మాత్రం పట్టించుకోలేదు. వరద జలాలపై ఆధారపడ్డ ఏపీ ప్రాజెక్ట్ కోసం అనుమతులతో పాటు నిధులను కూడా సమకూర్చుతోంది. బ్యాంకుల నుండి రుణాలు సేకరించడానికి పరిమితిని కూడా సడలించడానికి సిద్ధపడింది. తెలంగాణ ప్రాజెక్టులపై ఈ వివక్షను చూపిస్తున్న కేంద్రాన్ని నిలదీయాలని ఈ సమావేశం ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాం. పై అంశాల సహకారం కోసం రాష్ట్రం నుండి ప్రతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీలు కృషి చేయాలని కోరుతున్నాం. అవసరమైతే తెలంగాణ ప్రభుత్వం పోలవరం బనకచర్ల ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో పోరాటం చేయాలి.

# రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని పిల్లలకు పుస్తకాలు



**కూకట్‌పల్లి, జూన్ 19 (నవభూమి ప్రతినిధి):** ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ 55వ జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం కూకట్పల్లిలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జిట్టా సునీల్ కుమార్ యాదవ్ అధ్యక్షతన, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకులు రాహుల్ సింగ్, మల్కాజ్‌గిరి యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జిట్టా సుశీల్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. వేడుకల సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ రాహుల్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పిల్లలకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, తూము వేణు, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షుడు కృష్ణ రాజ్‌పుత్, చున్ను పాషా, గోవింద్ గౌడ్, రమణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.